GSTIN-NO:36FKPSI306PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

బుధవారం , జూన్ 02, 2025 పేజీలు 3



## నాణ్యమైన పోషకాహారం అందించాలి

**• విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**

**టీ మీడియా,జులై 1,ఖమ్మం:**

కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు. ఆంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శిశువుల ఎదుగుదల మానిటరింగ్నిరంతరం చేయాలని కలెక్టర్తెలిపారు. గర్భిణీ మహిళలకు వందశాతం టీకాలువేయించాలని అన్నారు. కలెక్టర్పర్యటన సమయంలో జిల్లా విద్యాధికారి ఎస్.సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కరుణ కుమారి, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**• ఎంపీ రఘురాం రెడ్డి • పలుచోట్ల ఆత్మీయ సమావేశాలకు హాజరు**

**టీ మీడియా,జులై 1,%-%కొత్తగూడెం:**

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుని.. సత్తా చాటుదామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం లక్ష్మీదేవి పల్లి మండలంలోని బంగారు చెలక, మైలారం, గట్టుమల్ల, రేగళ్ల, లక్ష్మీదేవి పల్లి, చాతకొండ, సీతారాంపురం, తెలగ రామవరం, హేమచంద్రాపురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాలకు హాజరయ్యారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తున్నా.. పలుచోట్ల తడుస్తూ కూడా సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్దబాబు లతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో

మిగతా 3లో

# కలర్ (ఫుల్లు) బేకరీలు

**• మేకప్ వేసుకున్న జాంగ్రీ**

**• ఆరెంజ్ చేగొడిలు**

**• చావు కేక కేకులు ..?**

**టి మీడియా, జూన్ 30,ఖమ్మం బ్యూరో** :స్వీట్ షాపులో ఆరెంజ్ కలర్‌లో చేగొడిలు%ొ% చూడగానే తినాలనిపిస్తున్నాయి కదూ! ఇక జాంగ్రీ%ొ% కలర్ ఫుల్లుగా మేకప్ వేసుకుని మిమ్మల్ని టెమ్ట్ చేస్తోంది కదూ. బేకరీల్లో ఏ ఫుడ్ ఐటమ్ చూసినా సరే, కలర్‌ఫుల్‌గా ఉంటాయి. కళ్లను ఇట్టే ఆకట్టుకుంటాయి. చూడగానే నోరూరిపోయి తినాలనిపిస్తుంది. వాటిని అలా కళ్లతో చూడగానే కడుపులో వేయాలనిపిస్తుంది. కానీ ఆ పదార్థాలు అన్నీ నేచురల్‌గా ఉండే కలర్ కంటే ఎక్కువగా ఉన్నాయి అని మీరు గమనించారు. ఇక జెల్లీస్ అయితే రకరకాల కలర్స్‌లో ఆకట్టుటాయి. ఆ జుజుబీలు చూస్తే చాలు నోట్లో నీళ్లూరుతాయి. ఇవన్నీ చూడగానే తినాలనిపిస్తాయి కదా! వీటన్నింటిని కలర్స్‌లో ముంచి తీశారు. వస్త్రాలకు రంగులు వేసినట్లు, మీరు తినే తిండికి కూడా రంగులు వేస్తున్నారు. హంగులు చేస్తున్నారు. రంగులు హంగులు పొంగులు చూసి తింటే మీకు రంగు పడడం ఖాయం. వినియోగదారులను ఆకర్షించేలా..రసాయన మిశ్రమాల వాడకం, వారం, పది రోజులపాటు అదే నూనెలో వేయించడం వంటివి ఇష్టారాజ్యంగా చేస్తున్నట్టు అప్పుడప్పుడు అధికారులు నిర్వహిస్తోన్న తనిఖీల సాక్షిగా బహిర్గతమవుతోంది. కేకులు తింటే కెవ్వు కేక్ కాదు%ొ%చావు కేక వేయాల్సి వస్తుంది. రస్కులు తింటే ఆస్పత్రికి పరిగెత్తాల్సిందే కేకులు, దిల్ పసందులు, కలర్‌ఫుల్ చాక్లెట్లు, సమోసాలు , వెజ్ నాన్ వెజ్ పఫ్‌లు, క్రీమ్ బ్రెడ్లు, చేగోడీలు%ొ%ఇలా





ఏదైనా సరే కలర్ పాయిజన్ పులుముకుని కళకళలాడిపోతున్నాయి. బేకర్ ఫుడ్ తింటే..ఆస్పత్రి బెడ్ ఎక్కాల్సిందే అన్నట్లుంది పరిస్థితి. రస్కులు తింటే ఆస్పత్రికి పరిగెత్తాల్సిందే. జిల్లా లోని ఏ బేకరీలో చూసినా ఇదే సీన్. కలర్ ఎక్కువ%ొ%క్వాలిటీ తక్కువ ఫుడ్సే కనిపిస్తున్నాయి.ర్స్ అధికారుల బృందాలుబేకరీలు, స్వీట్ షాప్ లపై ఆకస్మిక తనిఖీలు చేసి ఆహార పదార్థాలను సీజ్ చేసి నాచారంలోని తెలంగాణ ఫుడ్ సేఫ్టీ లేబరీటరీకి పంపారు. అక్కడ భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. ఆహార పదార్థాల్లో మోతాదుకు మించి కలర్స్ వాడుతున్నట్లు నిర్ధారణ అయింది. ఏ కలర్ అయినా గైడ్‌లైన్స్ ప్రకారం%ొ%100 పిఎంకంటే ఎక్కువ ఉండకూడదు. కానీ చాలా చోట్లు 200 పిఎం వరకు కలర్స్ యాడ్ చేస్తున్నారు. ఇవి కెమికల్స్ ఉండే సింథటిక్ కలర్స్. ఇవి తింటే మీ ఆరోగ్యం మటాష్ అంతే. కల్తీ రాయుళ్లు సీజన్‌ని బట్టి బేకరీ ఐటమ్స్‌ని కల్తీ చేస్తూ ఉంటారని, వాటిలో కలర్స్ యాడ్ చేస్తుంటారనిఫుడ్ సేఫ్టీ లేబరేటరీ సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ చెబుతున్నారు.

**రసాయన మిశ్రమాల వాడకం**

వినియోగదారులను ఆకర్షించేలా..రసాయన మిశ్రమాల వాడకం, వారం, పది రోజులపాటు అదే నూనెలో వేయించడం వంటివి ఇష్టారాజ్యంగా చేస్తున్నట్టు అప్పుడప్పుడు వంటకాల్లో నాణ్యతారహిత పదార్థాలు వాడుతున్నట్టు గుర్తించారు. రంగు, రుచి కోసం ప్రమాణాలకు విరుద్ధంగా నిషేధిత పదార్థాలూ వాడుతున్నట్టు పలుచోట్ల తేలిందని ఓ అధికారి చెప్పారు. ఇది ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతోంది. ఇక బిర్యానీలో బొద్దింకలు, టిఫిన్లలో పురుగులు వస్తున్నాయన్న ఫిర్యాదులు సాధారణమై పోయాయి. హోటళ్లు, వీధి వ్యాపారులు మాత్రమే కాదు.. కొన్ని చోట్ల కర్రీ పాయింట్లలోనూ రసాయన మిశ్రమాలు వినియోగిస్తున్నట్టు చెబుతున్నారు. రంగు కోసం చాయ్‌లోనూ పొడులు వాడుతున్నట్టు అధికారులు గుర్తించారు.

అవగాహన ఎక్కడ.

హోటళ్లు, వీధి వ్యాపారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆహార విక్రయంపై అవగాహన కల్పించేందుకుక్షేత్రస్థాయిలో నమూనాలను అక్కడికక్కడ పరిశీలించడంతోపాటు..

మిగతా 3లో

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

**టీ మీడియా,జులై 1,అర్వపల్లి:**

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయా విభాగాల సిబ్బందిని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ హెచ్చరించారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, తాసీల్దార్ కార్యాలయాలను ఆయన పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసి ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణీలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సహజ కాన్పులు అయ్యే విధంగా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు గర్భిణులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తగా ఉండాలని, జ్వర బాధితులను గుర్తించి ఆరోగ్య కేంద్రానికి పంపాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆశ డే కార్యక్రమం గురించి అరా తీశారు.

**తెలుగు, ఆంగ్లంలో పట్టు సాధించాలి**

విద్యార్థులు తెలుగు, ఆంగ్లంలో పట్టు సాధించాలని కలెక్టర్ అన్నారు. జడ్పీహెచ్‌ఎస్‌లో సిబ్బంది హాజరు, వివరాలు పరి శీలించిన ఆయన 10వ తరగతి విద్యార్థులను ఇంగ్లీష్ సబ్జెక్టుపై పలు ప్రశ్నలు అడిగారు. సందేహాలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులని అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇంగ్లీష్ లో వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి నందు ఇంగ్లీష్ సబ్జెక్టు ని విద్యార్థులచే చదివించారు. బోర్డుపై ఉన్న పదాలను విద్యార్థులు మంచిగా చదవడంతో కలెక్టర్ మెచ్చుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిశీలించి మెనూ ప్రకారం పిల్లలకి భోజనం అందించాలని సూచించారు.

**అర్జీలను త్వరగా పరిష్కరించాలి**

తాసీల్దార్ కార్యాలయంలో భూ భారతి సదస్సుల ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. క్షేత్ర స్థాయి పరిశీలనకి నోటీసులు జారీ చేసిన కుంచుమర్తి, బొల్లంపల్లి గ్రామాలకు చెందిన అర్జీలను పరిశీలించారు. త్వరగా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి భూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, తాసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ గోపి, మండల మెడికల్ అధికారి నగేశ్ నాయక్, జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం బాలు నాయక్, ఎంపీపీఎస్ హెచ్‌ఎం ఇందిరా, ఉపాధ్యాయులు మంజుల, నాగరాజు, హెల్త్ సూపర్ వైజర్ లలిత, ఆర్‌ఐలు జలందర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# పాఠశాల పునః ప్రారంభం

**టి మీడియా, జులై 1,పినపాక ప్రతినిధి:**
పినపాకమండలంలోని బొమ్మరాజు పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ కొమరం నాగయ్య పునః ప్రారంభించారు. సుమారు 15 ఏళ్ల క్రితం విద్యార్థులు లేకపోవడంతో ఈ పాఠశాలను మూసివేసిన అధికారులు ఇక్కడ ఉన్న రెండు ఉపాధ్యాయ పోస్టులు వేరే చోటకి బదిలీ చేశారు. ఇటీవల కాలంలో గ్రామంలో ప్రాథమిక స్థాయి బడి ఈడు పిల్లల సంఖ్య పెరగడంతో,గత రెండు మూడు ఏళ్లుగా గ్రామస్తులు తమ పాఠశాలను తిరిగి ప్రారంభించాలని పలు ప్రయత్నాలు చేశారు. ఇటీవల కొందరు మహిళలు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి తమ సమస్యను విన్నవించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో గ్రామంలో పాఠశాలను తిరిగి ప్రారంభించినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో సునీల్ కుమార్ మాట్లాడుతూ, మహిళల ప్రయత్నాన్ని అభినందించారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించడమే కాక,ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తోందన్నారు. అనవసరంగా డబ్బులు వెచ్చించి ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపవద్దని సూచించారు. ఇంకా ఎవరైనా గ్రామం నుంచి ప్రైవేట్ కి వెళుతుంటే వారందరినీ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి శ్రమదానంతో పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు రామిరెడ్డి, నరసింహారావు, సతీష్, శ్రీకాంత్, వీరభద్రం, మాజీ సర్పంచ్ మహేష్, సిఆర్పి గిరిబాబు, సీసీఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## బైరి శ్రీనివాసన్ సేవలు అభినందనీయం'



**టీ మీడియా,జులై 1,రామవరం :**
ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రంలో 35 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో పని చేసిన బైరి శ్రీనివాసన్ సేవలు అభినందనీయమని వక్తలు అన్నారు. మంగళవారం ఉద్యోగ విరమణ సందర్భంగా ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌లో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణ అధికారి కొలిపాక శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన బైరి శ్రీనివాస్ శ్రోతలను అలరించడానికి అనేక కార్యక్రమాలను రూపొందించారన్నారు. ఆయన ఆధ్వర్యంలో రూపొందిన "మరో ప్రపంచం" కార్యక్రమానికి జాతీయస్థాయి అవార్డు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు బాబు సింగ్, ప్రభాకర్ రావు, ఎస్.స్వామి, దాసరి వెంకటేశ్వర్లు, రవీందర్ సిబ్బంది, ఆర్జేలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిట్టీల పేరుతో మోసం.. నలుగురు అరెస్ట్



**టీ మీడియా,జులై 1,-మిర్యాలగూడ:**
చిట్టీల పేరుతో మోసాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను నల్లగొండ జిల్లా మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. సీఐ సోమనర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన సైదిరెడ్డి, కటికం వెంకట్‌రెడ్డి, ముత్తిరెడ్డికుంటకు చెందిన మామిళ్ల వెంకన్న, రాంనగర్‌కు చెందిన గుణగంటి జానయ్య కొంతకాలంగా చిట్టీల పేరుతో పలువురు నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎక్కువ వడ్డీ ఇస్తామని ఆశ చూపి 42 మంది నుంచి సుమారు రూ. 1.50 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు.డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల వద్ద నుంచి 46 చిట్టీ పుస్తకాలు, 50 ప్రామిసరి నోట్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు రాంబాబు, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

**-ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్**

**టి మీడియా, జులై 1, అశ్వారావుపేట:**
పంచాయతీ కార్యదర్శులు ఎవరూ ఎంపీడీఓ అనుమతి లేకుండా మండలం వదిలిపెట్టి వెళ్ళకూడదని,అనుమతి లేకుండా ఎవరైనా వెళ్తే వారు తదుపరి రోజున జిల్లా పంచాయతీ అధికారికి, డివిజన్ పంచాయతీ అధికారికి రిపోర్ట్ చేసి సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుంది అని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం పనులను, ఆసుపత్రులను పర్యవేక్షించారు.ఆరోగ్య అత్యవసర పరిస్థితులు ఆసన్నం అయినందున ఎవరూ పంచాయితీ ని విడిచి వెళ్ళ రాదని డీపీఓ చంద్రమౌళి ఆదేశించారని తెలిపారు. అట్టి పరిస్థితులను తీసుకొని రావద్దు అని, గ్రామ పంచాయతీలలో ముమ్మరంగా శానిటేషన్ పనులు చేయించి ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నివారణకు చర్యలు తీసుకుని,పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయవలసిందిగా, నీరు సరఫరా అయ్యే దగ్గర ఎక్కడ కలుషితం కాకుండా చూడాలని,రోడ్డుకు ఇరు పక్కల సీసాలు,ప్లాస్టిక్ వస్తువులు ఏమీ ఉండకుండా చూడాలని, వాటిని డంపింగ్ యార్డ్ కి చేర్చి సెగ్రేషన్ చేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీ సెక్రెటరీ లు చేసే ప్రతీ పనినీ పనికి ముందు రెండు ఫోటోలు ఫైల్ చేసి ఉంచుకోవాలని, బిల్లు పేమెంట్ చేసే సమయంలో ఆ ఫైల్ ఉపయుక్తంగా ఉంటుందని సూచించారు. ఈయన ఈజీఎస్ ఏపీవో రామచంద్రరావు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి మరోసారి గట్టిగా బుద్ధి చెబుదామని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింతగా వివరించాలన్నారు. రూ. 22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55 లక్షల ఇళ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ. 4 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాల్లో..లి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వైద్యాధికారులను సన్మానించిన నాయకులు

**టి మీడియా, జులై 1, పినపాక ప్రతినిధి:**
డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సంకీర్తన, శివ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ,మనల్ని సృష్టించింది కంటికి కనపడని ఆ దేవుడైతే, మనకు ప్రాణం పోసేది కాపాడేది వైద్యులేనని వారినే ప్రతి ఒక్కరు దేవుళ్ళుగా భావిస్తారని అన్నారు. మండలంలో ప్రజలకు వైద్యులు అందిస్తున్న వైద్యం పట్ల ఎంతో మందిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన సందర్భాలు ఉన్నాయని,ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు వారు అందిస్తున్న వైద్య సేవలు మరువలేనివ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, మట్టా వీరభద్రారెడ్డి,ఎస్కే మోసిన్,గొల్లపల్లి నరేష్ కుమార్,దారావత్ హర్ష నాయక్,వేముల విజయ్,కుంజ జాను, కోలా శశికాంత్ పాల్గొన్నారు.



## అన్యాయం జరిగిన ఊరుకునేది లేదు

**ఎల్ పి హెచ్ ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడా రమేష్ నాయక్**

**టీ మీడియా , జులై 1,మహబూబాబాద్:**
కేసముద్రం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండాలో కేసముద్రం మండల అధ్యక్షుడు బాలు నాయక్, ఉపాధ్యక్షుడు వెంకన్న నాయక్ఆధ్వర్యంలో లంబాడ హక్కుల పోరాట సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారోజు వీరన్న ఆశయ సాధనలో భాగంగా లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భవించింది. మానుకోట గిరిజన జిల్లా లో లంబాడి సామాజిక వర్గ ప్రజలతోపాటు గిరిజన, ఎస్సీ , బీసీ, మైనార్టీ వర్గ ప్రజలకు ఏమాత్రం అన్యాయం జరిగిన సహించేది లేదుఅని,వారికి న్యాయం జరిగేంత వరకు మా లంబాడి హక్కుల పోరాట సమితి పూర్తిస్థాయిలో మద్దతు ఉంటుందని తెలియజేస్తూ నిరంతరం పోరాటాలు చేస్తామని తెలియజేశారు.



## ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

**టి మీడియా, జులై 1, పినపాక ప్రతినిధి:**
మనల్ని సృష్టించింది కంటికి కనపడని ఆ దేవుడైతే, మనకు ప్రాణం పోసేది మాత్రం కనపడే వైద్యులేనని వారినే ప్రతి ఒక్కరు దేవుళ్ళుగా భావిస్తారని ఎస్ కే టి గ్రూప్స్ డైరెక్టర్ పిచ్చేశ్వర రావు అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా అశ్వాపురం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను మరియు భారజల కర్మాగార వైద్యులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో ప్రజలకు వైద్యులు అందిస్తున్న వైద్యం పట్ల ఎంతో మందిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన సందర్భాలు ఉన్నాయని, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు వారు అందిస్తున్న వైద్య సేవలు మరువలేనివన్నారు. భారజల కర్మగార ఆసుపత్రి నందు కూడా ఉద్యోగులకు వారు చేస్తున్న వైద్య సేవలు మరువలేనివి అని అన్నారు.అశ్వాపురం మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు ఈ సీజనల్ వ్యాధుల పట్ల సాధ్యమైనంత వరకు భారజల కర్మాగారం తరపున కూడా వైద్య సేవలు అందించాలని ఎస్కేటి గ్రూప్స్ డైరెక్టర్ పిచ్చేశ్వరరావు అడుగగా,వారు సానుకూలంగా స్పందించి మన మండలంలోని గిరిజన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామనడం సంతోషం గా ఉందన్నారు. మండల ప్రభుత్వ ఆసుపత్రి మరియు బారజల కర్మాగార ఆసుపత్రి నందు వైద్యం అందిస్తున్న వైద్యులు విజయకుమార్, మదన్ మోహన్ , సంకీర్తన,శివకుమార్, చంద్రిక రెడ్డి, ప్రగతి లకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు, కందుల కృష్ణార్జునరావు ప్రముఖ న్యాయవాది గురుకృష్ణ,బాలజల ఉద్యోగులు వెంకటేశ్వర్లు, కొర్లకుంట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ల కు అవగాహన కార్యక్రమం

**టీ మీడియా, జులై 1 ,తిరుమలాయపాలెం**



:తిరుమలాయపాలెం మండల కేంద్రం రైతు వేదికలో కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీమతి బి సరిత మరియు తిరుమలాయపాలెం మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి మండలంలో విత్తన ఎరువులు మరియు పురుగుమందుల డీలర్ల సమావేశం నిర్వహించి వారికి విత్తన ఎరువుల పురుగుమందుల వ్యాపారం చేయుటకు కావాల్సిన నియమ నిబంధనలను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు గాని పురుగు మందులు గాని అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు

# అన్నీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతిలో అప్‌లోడ్

**-అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**

**టీ మీడియా,జులై 1,ఖమ్మం:**
రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన అన్నింటినీ సానుకూలంగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్ గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులకు కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు అందించాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఇందులో 8,27,230 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తులను డేటా ఫార్మేట్ లో భూభారతి పోర్టల్ లో నమోదు చేశామన్నారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించామన్నారు. సర్వే నెంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు వంటి 30 రకాల భూ సమస్యలపై 8.27 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు.



**సమస్యల్లోనే రైతాంగం**

రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే ధరణి పోర్టల్ మూలంగా రైతాంగం సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిసిందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన స్వార్ధ పూరితమైన ఆర్వోఆర్ చట్టం 2020 వల్ల ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజానీకానికి భూభారతి చట్టం ద్వారా విముక్తి కల్పిస్తామన్నారు. కింది నుంచి పైస్థాయి వరకు మొత్తం రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక ఎజెండాగా తీసుకొని సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రైతుల సంతోషమే ధ్యేయంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని, అంకితభావంతో సానుకూల దృక్పథంతో ఈ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు



## భీక్యతండాలో ఘనంగా సీత్లా వేడుక



**పాడిపంటల సమృద్ధికి దాటోడీ**

**టీ మీడియా,జూలై 1, సింగరేణి (కారేపల్లి):**
సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ బీక్యతండాలో మంగళవారం సీత్లా(దాటోడీ) పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాడిపంటల సమృద్ధికి బంజార గిరిజనులు ఈ దాటోడి వేడుకను నిర్వహించటం ఆనవాయితీ. గిరిజనులైన లంబాడీలు (బంజారాలు) పవిత్రతో జరుపుకునే మొదటి పండుగ సీత్ల పండుగ. ఆ రోజు సీత్లా భవానీని పూజిస్తారు. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా భవానీ దేవత కాపాడుతుందని బంజారాల నమ్మకం. ఆషాఢమాసంలో మంగళవారాలలో ఈ పండుగను జరుపుతారు. తండాల సరిహద్దులో (పొలిమేరల) సీత్ల భవానీని ప్రతిష్టిస్తారు. పురుషులంతా కోళ్లు, మేకలతో డప్పు వాయిద్యాలు వాయిస్తూ, మహిళలు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్లు, లాప్సి పాయసం సమర్పిస్తారు. కోళ్లు మేకలను బలి ఇచ్చి వాటి పైనుంచి పశువులను దాటిస్తారు. అందుకనే దీనిని దాటోడీ అని అంటారు.



## ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోండి

**టీ మీడియా,జులై 1, సింగరేణి (కారేపల్లి) :**
దివ్యాంగ చిన్నారులకు నిర్వహించే ఫిజియోథెరపీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐఈఆర్‌పీ టీ.శైలజా కోరారు. కారేపల్లి మండల వనరుల కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దివ్యాంగులకు చిన్నారులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈసందర్భంగా ఐఈఆర్‌పీ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులలో ఫిజియోథెరపీ ఎంతో ఫలితాన్ని ఇస్తుందన్నారు. శిబిరానికి వచ్చే పిల్లలతో పాటు సహాయకులకు రవాణా భత్యం ఉంటుందని తెలిపారు. ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని ఎంఈవో దుగ్గిరాల జయరాజు పరిశీలించారు.

## మేయర్ స్థానమే లక్ష్యం

**-ఎన్నికలను ఎదుర్కోవాలి : ఆర్జేసి కృష్ణ**

**టీ మీడియా,జులై 1, ఖమ్మం:**



రానున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానమే లక్ష్యం గా మున్నూరు కాపులు మిగతా బీసీ కులాల ను కలుపుకొని ముందుకు సాగాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. సంఘం 33వ డివిజన్ ఆత్మీయ సమావేశం స్థానికం గా జరిగింది.ఈ కార్యక్రమం లో కృష్ణ అతిధి గా పాల్గొని మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపులు మిగతా బీసీ కులాల ను కలుపుకొని ఐక్యం గా ముందుకు సాగాలన్నారు.రాజకీయ పార్టీ లు మున్నూరు కాపులతో పాటు బీసీ కులాల వారికి జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు.వారికే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.అనంతరం డివిజన్ నూతన కమిటీ నీ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు గా మార్తా నరసింహా రావు,అల్లం వీరభద్ర%శీ% ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు గీత వెంకన్న,కొత్తా సీతారాములు, తాళ్లూరి హనుమంతరావు,తోట వీరభద్రం, కస్తూరి లక్ష్మీ నారాయణ,జంగిలి రమణ, గుండెపునేని కమలాకర్,అల్లం శ్రీను,యర్రా అప్పారావు,మాటేటి రవి తదితరులు పాల్గొన్నారు.



## ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**నిరుద్యోగ యువతకు సదవకాశం**

**టీ మీడియా , జులై 1 ,మహబూబాబాద్ :**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. బయ్యారం గ్రామసెక్రెటరీ శ్రీధర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి సారథ్యంలో జాబ్ మేళా నిర్వహించారు. బయ్యారం మండల గ్రామపంచాయతీ నందు జాబ్ మేళాలో 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసి, ఫెయిల్ అయి కాలిగా ఉంటున్న వాళ్లు ఇటువంటి జాబ్ మేళా అవకాశాన్ని వినియోగించుకోవాలి, ఉచిత హాస్టల్ వసతి, ఉచిత శిక్షణ సుమారు రెండు నెలలు ఉంటుందని, అనంతరం శిక్షణ పూర్తి చేసిన వారికి 100% ఉద్యోగ అవకాశాలు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తున్నాం అని వివిధ రకాల శిక్షణలో మరింత నైపుణ్యం మెరుగుపరుచుకోవచ్చు అని అలాగే శిక్షణ అనతరం ఎన్.ఎస్.డి.సి వారి శిక్షణ సర్టిఫికెట్ కూడా ఇస్తారు అని వివరించారు. గ్రామ సెక్రెటరీ శ్రీధర్ మాట్లాడుతూ ఉచిత శిక్షణ 100% జాబ్ గ్యారంటీ ఇస్తున్నా ఈ ప్రథమ్ సంస్థ వారికి ధన్యవాదాలు తెలియపరిచారు ఈ సంస్థలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇస్తున్నారు కావున ఆసక్తిగల బయ్యారం మండల యువతీ యువకులు కోఆర్డినేటర్స్రవంతికి సంప్రదించాలని ఈ జాబ్ మేళాలో అనివార్య కారణాలవల్ల పాల్గొనని వారు ఈ నెంబర్ కి 9063484855 సంప్రదించి నిరుద్యోగులు శిక్షణ పొందిఉద్యోగంసంపాదించాలనికోరుకున్నారు.ఈ జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## కలర్

వ్యాపారులకు శుచి, శుభ్రతతో కూడిన ఆహారం అందించడం ఎలా అన్న దానిపై అవగాహన కల్పించాలి. పరీక్షలు చేస్తున్నామని చెబుతున్నా..క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. దీంతో కల్తీ ఆహార పదార్థాల వినియోగం గణనీయంగా పెరుగుతోంది.

**పట్టని ఫుడ్ సేఫ్టీ**

తమ పరిధిలోని హోటళ్లను నిరంతరం తనిఖీ చేస్తూ వినియోగదారులకు సురక్షిత ఆహారం అందేలా చూడాల్సిన బాధ్యత ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ది. ప్రతి నెలా కనీసం పది హోటళ్ల నుంచి నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపాలి. రెండు, మూడు కంటే ఎక్కువ శాంపిల్స్ సేకరించడం లేదన్న ఫిర్యాదులున్నాయి. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల రాకతో పరిస్థితి మారి.. సురక్షిత ఆహారం అందుతుందని భావించినా..ఇప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. కల్తీ పదార్థాల విక్రయం క్రమేణా పెరుగుతోంది. కొన్ని ఫ్రైడ్ చికెన్‌విక్రయ సంస్థల్లోనూ అనారోగ్యకర ఆహారం వినియోగదారులకు అందిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇటీవల ఏపీలోని ఓ ఫ్రైడ్ చికెన్ సెంటర్‌లో నూనె మార్చకుండా రోజుల తరబడి వినియోగిస్తున్నట్టు గుర్తించారు. నూనెలో సాధారణంగా టోటల్ పొలార్ పౌండ్ కౌంట్ 25 లోపు ఉండల్సి ఉండగా.. ఏపీలో 38 శాతం దాటినట్టు గుర్తించారు. నగరంలోనూ మెజార్టీ హోటళ్లు, వీధి వ్యాపారులు నూనెను రోజుల తరబడి మరగబెడుతుంటారు. దీనివల్ల దీర్ఘకాలంలో కేన్సర్, గ్యాస్ట్రిక్, కాలేయ సంబంధిత సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయినా, ఈ విషయాన్ని జీహెచ్‌ఎంసీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.



## డా. నవీన్ రెడ్డికి ఘన సన్మానం

**టి మీడియా, జులై 1,మధిర**
:అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మధిరలోని హై కేర్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ జంగా నవీన్ రెడ్డికి నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ వేడుకలో డాక్టర్ నవీన్ రెడ్డితో పాటు, హాస్పిటల్‌లోని ఇతర వైద్యులు డాక్టర్ మందడపు శరత్ చంద్ర, డాక్టర్ జి.ఉదయ్ కిరణ్ రెడ్డి, మరియు డాక్టర్ పి.తేజస్వినిలకు కూడా శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ జంగా నవీన్ రెడ్డి మధిరలో అనేక సంవత్సరాలుగా ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తూ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఆయన సేవలు అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా మధిర మరియు పరిసర ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, సత్తిరెడ్డి, చెరుకూరి కోటేశ్వరరావు, హాస్పటల్ సిబ్బంది పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డా. కోట రాంబాబుకు సన్మానం .

**టి మీడియా, జులై 1,మధిర :**అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా కెవిఆర్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట రాంబాబులి ను %ఖీ% నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిరలో అనేక సంవత్సరాల నుండి అతి తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తూ అందరి మన్నలను పొందిన వ్యక్తిగా డా. కోట రాంబాబు పేరొందారు అని కొనియాడారు. వారు ఇంకా మధిర , పరిసర ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట జయరాజు, వడ్లమూడి వెంకటేశ్వరరావు, భాస్కరరావు, సరిమల్ల నవీన్, మోదుగు సైదులు, ప్రపుల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

